LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 72 | సంచిక : 10 | 9.3.2001 | శుక్రవారం | 12 పేజీలు | విడిప్రతి : రూ.2.00లు | జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

D.R. UTTHAMA DAYS INN

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

- ప్రతి సోమ, గురు, శనివారాల్లో వివిధ రకాల శాకాహార రుచుల సమ్మేళనంతో బఫే డిన్నర్ - 7.30 నుంచి 10.30 గంటల వరకు కేవలం 99 రూపాయలకే.
- ప్రతిరోజూ వెజ్, నాన్‌వెజ్ ఐటమ్స్‌తో బఫే డిన్నర్ మరియు లంచ్.
- రాత్రి 11.30 గంటల తర్వాత మిడ్‌నైట్ బిర్యానీ, సాఫ్ట్‌డ్రింక్స్ మరియు ఐస్‌క్రీమ్‌తో - కేవలం 85 రూపాయలకే.

టేబుల్‌ను ముందుగానే రిజర్వ్ చేసుకోండి.

Phones : 317777 - 10 Lines

# వచ్చే డబ్బంతా ఏమైపోతున్నది?

## ఓవర్‌డ్రాఫ్ట్ తీసుకోనిదే పూట గడవడంలేదు రాష్ట్ర ప్రభుత్వానికి!

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు చెప్పమని ప్రభుత్వాన్ని నిలదీసి అడగ వల్సిన సమయం ఆసన్నమైంది. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అధికారం స్వీకరించినప్పటి నుంచి రాష్ట్ర ఖజానా దివాలాస్థితిలోనే కొట్టుమిట్టాడు తున్నది. ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు అన్న మాట చంద్రబాబు కూడా దాచి పెట్టడం లేదు. తొలిసంవత్సరంలోనే ఆయన ఇదే మాటలు చెప్పి కరెంట్ ఛార్జీలు, వాణిజ్య పన్నులు, భూమి శిస్తు, నీటి తీరువా, ప్రొఫెషనల్ టాక్స్ వంటి వన్నీ పెంచారు. ఆ తర్వాత సబ్సిడీ బియ్యం ధరను కిలో 3.50 పైసలకు, కొన్నినాళ్ల తర్వాత కిలో 5.00 రూపాయలకు పెంచారు. మరికొంత సమయం తీసుకుని బియ్యం కోటా తగ్గించారు. ఇంకొక ప్రక్క బోగస్ కార్డుల ఏరివేత జరిపారు. ఆర్టీసి బస్ ఛార్జీలు ఒకేసారి రెట్టింపు చేశారు.

ఇవన్నీ చాలలేదని నిషేధం ఎత్తివేసి ప్రభుత్వం తరఫున బ్రాందీ, విస్కీలు అమ్ముతున్నారు. అంతటితోను తృప్తి పడక కరెంట్ ఛార్జీలు గత ఏడాది మరొక సారి పెంచారు. వాటిని భరిం చడం మా వల్ల కాదని ఏడుకోట్ల ఆంధ్రులు నెత్తి నోరు బాదుకుని మొర పెట్టుకున్నా చలించలేదు. ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు కాబట్టి, కరెంట్ సరఫరా జరగాలంటే ధరలు పెంచక తప్పదని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారాయన.

ఈ ధరల హెచ్చింపు ఒక ప్రక్క జరుగుతుంటే మరొక ప్రక్క అప్పుల సేకరణ ముమ్మరంగా జరుగుతున్నది. ప్రపంచ బ్యాంక్ ఎన్ని అడ్డ దిడ్డమైన షరతులు పెట్టినా, తల తాకట్టు పెట్టమని వత్తిడి చేసినా భరించి మరీ అప్పు తెస్తున్నారు. విద్యుత్ బాండ్ల పేరుతో,

తరువాయి 13వ పేజీలో

# గ్రీన్‌గ్లోరీ దగాకోరుల పాపం పండింది

చేసిన పాపం వూరకే పోదు; ఎప్పుడో ఒకప్పుడు అందుకు ప్రాయ శ్చిత్తం అనుభవించక తప్పదు. గ్రీన్‌గ్లోరి దగాకోరు వ్యవహారంలో అదే నిజమైంది. జిల్లాలో వున్నత స్థానం మాది, మమ్మల్ని ఎవరేమి చేయగలరు అని విర్రవీగి మరీ, అమాయకుల నెత్తిన శఠ గోపం పెట్టిన ఘరానా పోలీసు దగాకోరులపై చర్య తీసుకోవడానికి ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది.

గ్రీన్‌గ్లోరి మోసం కథ తెలియని వారు జిల్లాలో ఎవరూ లేరు. అంత సులభంగా మర్చిపోగలిగే మోసం కాదు అది. మన పాత ఎస్పీ నరసయ్య గారు, ఆయన శిష్య బృందం ఒక అరడజను మంది కల్సి ఈ మనీ చైన్ లింక్ పథకాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నడిపించారు. ఇది పచ్చి మోసం అని తెలుస్తూనే వున్నా, తమకు వచ్చే కమీషన్లకు కక్కుర్తిపడి వ్యాపారులపై పోలీసు జులుం ప్రదర్శించి మరీ డబ్బు దండారు. పోలీసులను చూసి ఎక్సైజ్, రెవిన్యూ, పంచాయతీరాజ్ వంటి ఇతర

తరువాయి 8వ పేజీలో

**పాత ఎస్పీతో సహా ఆరుగురు పోలీసు అధికారులు, 16 మంది ఇతర అధికారుల పాత్రపై సిబిసిఐడి దర్యాప్తు!**

### గమనిక

ఈ వారం జమీన్‌రైతు సంచికతో పాటు వైద్య రంగంపై విశిష్ట వ్యాసాలు ప్రత్యేకం.

... సంపాదకుడు

నూతన భవన ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలతో

అందరికీ అందుబాటులో - అత్యంత ఆధునిక పరికరాలతో

లలిత 'ఐ' హాస్పిటల్

15/246, బృందావనం, నెల్లూరు





Dr. B. SIVAPRATAP REDDY,
M.S.,D.O.
Consultant Ophthalmic Surgeon

FACILITIES AVAILABLE

- I.O.L. SURGERY
- ND. YAG LASER TREATMENT
- CONTACT LENS FITTING
- OPHTHALMIC "A" SCANNING WITH PACHYMETRY
- GLAUCOMA SURGERY
- SQUINT SURGERY
- PHACO SURGERY (Sutureless technique for cataract extraction & I.O.L. implantation)

# అమితాబ్ కవితా కబాబ్

స్టార్ టివిలో అమితాబాచ్చన్ నిర్వహించే 'కౌన్ బనేగా కరోడ్‌పతి' కార్యక్రమాన్ని క్రమం తప్పక చూస్తుండే వారికి, హీరోయిన్ ఐశ్వర్యారాయ్ అభిమానుల అభిమానమేమిటో బోధపడు తుంది. కొందరు ఐశ్వర్యతో ఏదో ఒక దేశానికి ఒంటరిగా పోవాలని కోరు కొంటారు. ఈ మధ్య పోటీదారుడొకరు అమితాబ్‌ను ఒక వింత కోరిక కోరారు. తాను ఐశ్వర్య మీద ఒక కవిత వ్రాసానని దాన్ని ఎలాగైనా ఆమెకు పంపాలని కోరాడు. అమితాబ్ మొదట ఆశ్చర్య పోయినా తర్వాత ఆ కవితను తీసుకొన్నాడు. ఒక రోజు అమితాబ్ ఐశ్వర్యకు ఫోను చేసి 'అయిష్.. మీకొక కానుక పంపిస్తున్నా, అందుకోండి' అంటూ చెప్తే ఆమెదానికోసం ఎదురుచూస్తూ కూర్చొందట. చివరికి ఆయన పంపిన

## ఐశ్వర్య 'ఆశ'

అభిమాని కవితను చదివి నవ్వుకొని, ఈ కవిత వ్రాసింది మీరైతే ఎంత బాగుండేది అని అమితాబ్‌కు తిరిగి ఫోన్ చేసేసరికి, ఆయన ఆశ్చర్యపోయాడట.




లిటిల్ గ్యాంగ్ ముహూర్తపుషాట్‌కి కృష్ణపై క్లాప్‌ఇస్తున్న హోంమంత్రి దేవేంద్రగౌడ్.

# నేను మనుషుల్ని నమ్మను!

ఎవరినైనా నమ్ము, మనుషుల్ని కాదు అంటున్నాడు హృతిక్ రోషన్. కొత్తగా పెళ్లయిన హృతిక్ ఇలా ఎందుకు

## హైదరాబాదు సినిమా వార్తలు

చెబుతున్నాడని ఆశ్చర్యపోవద్దు. తాను అనేకానేక ఇబ్బందులకు గురయ్యానని హృతిక్ చెబుతున్నాడు. ఏమి ఎరుగని తనను నేపాలీ సోదరుల దృష్టిలో దుష్టుడిని చేసిన వారు కొందరైతే, చుట్టూ వుంటూ దెబ్బతీసినవారు మరికొందరం టున్నాడు. తనకు, కరీనాకు గొడవలు న్నాయని ప్రస్తుతం కొత్త వివాదం లేవదీశారు. లండన్‌లోనేను, కరీనా ఒకే గదిలో వున్నామని, విమానంలో ఒక సీటులో ప్రయాణించామని ఏవేవో వ్రాస్తున్నారు. కానీ ఇవన్నీ చూసి నా భార్య నవ్వుకొంటున్నట్లు చెబుతూ, తమ మధ్య ఎవరూ చిచ్చుపెట్టలేరన్నాడు.

# సభ్యతగానే 'అందాల' విందిస్తా

ఒక్క సినిమాతో తిరుగులేని స్టార్‌డమ్‌ను తన స్వంతం చేసుకొంది నువ్వేకావాలి ఫేం రిచా. నువ్వేకావాలి హిట్‌తో పలువురు తెలుగు, తమిళ, కన్నడ, మళయాల చిత్రాల నిర్మాతలు కలసి ఫాన్సీ రేట్లు ఆఫర్ చేస్తున్నా మంచి చిత్రాలనే అంగీకరిస్తుందామె. మనసిస్తారా చిత్రంలో నటించేందుకు హైదరాబాద్ వచ్చిన రిచా కాసేపు ముచ్చటించింది. చిన్న వయసు నుంచే ప్రముఖ కంపెనీలకు మోడలింగ్ చేసాను. 'లంహే'హిందీ సినిమాలో చిన్నప్పటి శ్రీదేవిగా నటించాను. దాని తర్వాత సినిమాల్లోనే నటించలేదు. నాకు డాన్స్ అంటే చాలా ఇష్టం. అరంగేట్రం చేసిన తర్వాత చాలా ప్రదర్శనలు ఇచ్చాను. ఇంటర్ సెకండ్ ఇయర్

## నువ్వేకావాలి ఫేమ్ 'రిచా' ఉవాచ

అయ్యాక నిర్మాత రవికిషోర్ బొంబాయి వచ్చి కలిశారు. నటించాలా వద్దా? అనే సందిగ్ధంలో పడ్డాను. ఒక సినిమాలో నటిద్దామని 'నువ్వేకావాలి' సినిమాను ఒప్పుకొన్నాను. ఆ సినిమా పెద్ద హిట్ అయ్యేసరికి ఏం మాట్లాడాలో తెలియడం లేదు. ఎక్కువ సినిమాలు చేయాలనే ఆశ నాకు లేదు. తక్కువ సినిమాలు, మంచివి ఎన్నుకొని చేస్తున్నాను. ఏ సినిమాకైనా మంచి కథ ముఖ్యం. కథ బాగుంటే పాత్రలకు పేరు వస్తుంది. గ్లామర్ పాత్రలు చేస్తాను. అయితే ఆలాగని ఎక్స్ పోజింగ్ చేయను. అందంగా కనిపించడంలో తప్పు లేదు గానీ అసభ్యంగా కనిపించకూడదన్నది తన అభిమతమంది.

# కష్టాలతో రాటుదేలిపోయా

జీవితంలో తగిలిన ఎదురు దెబ్బలు తనను రాటుదేలుకొనేలా చేశాయని నటి విజయశాంతి చెప్పారు. దేవాలయం చిత్రం షూటింగ్‌లో వున్నప్పుడు మా నాన్నగారు చనిపోయారు. గుండెలు పిండేసే బాధ, లోపల

## విజయశాంతి

బాధవున్నా, కెమెరా ముందు నవ్వుతూ నరకం అనుభవించాను. షాట్ అయిపోగానే మేకప్ రూంలోకి వెళ్లి ఏడ్చేసేదాన్ని. నాన్నగారు పోయిన బాధ నుండి తేరుకొంటున్న సమయంలో అమ్మ పోయింది. ఒక సంవత్సరమే తేడా. దేవుడెందుకిలా నా జీవితంతో ఆడుకొంటున్నాడని కోపం వచ్చింది. దేవుణ్ని తిట్టుకొన్నాను. నటన మీద దృష్టి కేంద్రీకరించే సమయంలో నా గురువు టి.కృష్ణగారు పోయినారనే వార్త వినాల్సి వచ్చింది. పగవాళ్లకు కూడా ఇటువంటి పరిస్థితి రాకూడదని కోరుకొన్నాను. నాకు జ్వరం వచ్చినా, కష్టం కలిగినా ఎవరితో చెప్పుకోవాలో తెలిసేది కాదు. ఇవన్నీ తలచుకొని ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాను. ఆ తర్వాత గుండె నిబ్బరం చేసుకొని మనసును గట్టి పర్చుకొన్నాను. నాకు నేనే పెద్దదాన్నిగా ఫీలయ్యి ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవాలని నిశ్చయించుకొని, ఆ విధంగానే రాటుదేలి పోయినట్లు విజయశాంతి ఆవేదనతో చెప్పింది.

# 'నవ్వుతూ బతకాలిరా' ఏడ్చినట్టుంది

"నవ్వుతూ బతకాలిరా"అనే నానుడి చాలా పాతది. దర్శకుడు కోడిరామకృష్ణ దీన్ని ఒక సందేశంగా అదే పేరు గల చిత్రం ద్వారా అందించాడు. జి. అరుణకుమారి శ్రీ సప్తగిరి చిత్రాలయా సంస్థ పేరున "నవ్వుతూ బతకాలిరా "చిత్రం నిర్మించింది.

నవ్వుతూబతకాలిరా అని ఎదుటి వారికి చెప్పటం సులభం కాని నవ్వుతూ బతకటం మాత్రం చాలా కష్టం. సంసారం సాగరమన్నారు. లోకం ముళ్ళ కంచె అని అందరికీ తెలుసు. సంసారంలోను, లోకం తీరులోను కలహాలు, ప్రతీకారాలు, బ్రతుకు భారం చేసే సమస్యలు, కష్టాలు కన్నీళ్ళు వీటన్నటిని భరించి బ్రతుకు భారాన్ని గుండెల్లో దాచుకొని, నవ్వుతూ బతకాలంటే అంత సులభమైన విషయం కాదు. అయినా

## చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

నవ్వుతూ బతకాలంటాడు దర్శకుడు. నవ్వుతుంటే సంతోషం కలుగుతుంటుంది. మనిషికి సంతోషం సగం బలం కదా. అందుకే నవ్వుతూ బతకాలంటాడు. ఎలా అనేదానికి తార్కాణంగా, గుండెలో ఎంతో విషాదమున్నా కళ్ల ముందు ఎన్ని కష్టాలు నిలుచున్నా, జీవితం సమస్యల వలయంలో చిక్కుకున్నా బతుకు నరకం అనిపించినా వాటన్నిటినీ ఈజీగా తీసుకొని, తాను నవ్వుతూ ఇతరులను నవ్వించే పాత్రను ఈ చిత్రంలో సృష్టించాడు దర్శకుడు. ఆ పాత్ర ద్వారా నవ్వుతూ ఎలా బ్రతకాలో చూపేందుకు ప్రయత్నించాడు. ప్రయత్నం అనుకున్నంతగా ఫలించలేదు.

అది హీరో పాత్ర. ఆ పాత్రను చక్రవర్తి పోషించాడు. అతనిలో కొన్ని

తరువాయి 13వ పేజీలో


E.N.T. CARE FOR BETTER LIFE

శివప్రియ చెవి, ముక్కు, గొంతు వైద్యశాల

విజయమహల్ గేటు దగ్గర, (డా. జయప్రద హాస్పిటల్ వెనుక), నెల్లూరు . 1. ఫోన్స్ : 321224 (C), 332130 (R)

డాక్టర్ బి.వి.యస్. రావు, మెడ్విన్ హాస్పిటల్, హైదరాబాదు వారి ఆధ్వర్యంలో

మైక్రో సర్జరీ మరియు ఎండోస్కోపిక్ ఆపరేషన్లు

మార్చి 18, 19 తేదిలలో నిర్వహించబడును.

ఆపరేషన్లు అవసరమైనవారు ముందుగా సంప్రదించవలెను.

చెవిలో చీముకారుతున్నా, వినికిడి నరము అతుక్కొని చెవుడు వున్నా

మైక్రోసర్జరీ ద్వారా మరియు సైనసైటిస్‌కు, నేసల్ పాలిప్స్‌కు ఎండోస్కోపిక్ ఆపరేషన్లు చేయబడును.



డాక్టర్ ఎ. వెంకటరమణారెడ్డి, M.S. (ENT), F.C.G.P., చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు



కస్టమర్ దేవుళ్లందరికీ వందనాలు



జిల్లాలోని ఐ.ఓ.సి. పెట్రోల్‌బంకుల్లో ఉత్తమ బంకుగా ఎన్నికైన నెల్లూరు ఆర్.కె.టి. సర్వీస్ స్టేషన్ నిర్వాహకుడు ఎం. రత్నంకు అవార్డునందజేస్తున్న ఐఓసి సీనియర్ మేనేజర్ వెంకటేష్‌కుమార్.

జిల్లాలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులన్నింటిలోనూ ఎక్కువ వ్యాపారం, నాణ్యత, వినియోగదారులను సంతృప్తిపరిచే సేవలు చేసి **ఉత్తమ పెట్రోల్ బంకు**గా అవార్డు పొందిన శుభసందర్భంలో ఖాతాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాము. భవిష్యత్తులో కూడా ఈ స్థానాన్ని నిలుపుకొనేందుకు అహర్నిశలు కృషిచేస్తామని మనవి చేస్తూ...

సదా మీ సేవలో

## R.K.T. సర్వీస్ స్టేషన్

డీలర్ : ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్
బోసుబొమ్మ వద్ద, నెల్లూరు,
ఫోన్ : 331334

# స్పందన చికిత్సాలయ

SPANDANA CHIKITSALAYA — PROMOTES PEACE

**SPANDANA INSTITUTE OF PSYCHIATRY & RESEARCH & REHABILITATION CENTRE (SIPARC)**

## ప్రారంభోత్సవ ఆహ్వానము

ఆధునిక పద్ధతులతో, అధునాతన వసతులతో అన్ని వయస్సుల మానసిక దీర్ఘ కాలిక రోగులకు వసతి, ఉత్తమ వైద్యం అందించేందుకు ప్రముఖ వైద్యులు, మానసిక వైద్యనిపుణులచే ప్రారంభించబడుచున్న

"స్పందన మానసిక వైద్యశాల"

ఆసియాలోనే పేరెన్నికగల బెంగుళూరు నందు శిక్షణ పొంది నెల్లూరు పట్టణంలో ఎంతో అనుభవం పొంది పేరు ప్రఖ్యాతలు సాధించిన "డా॥ ఉదయకుమార్" ఆధ్వర్యమున ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్ట మొదటి సారిగా **సైక్రియాట్రిక్ & రిహాబిలిటేషన్ సెంటర్** ను ప్రారంభిస్తున్న శుభ సందర్భమున సహ డాక్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, పూర్వ పేషెంట్లకు ..........

**మా హృదయపూర్వక ఆహ్వానం**

| | | |
|---|---|---|
| ముఖ్య అతిథి | : | డా॥ మనోహర శ్రీనివాస D.P.M., న్యూరో సైక్రియాట్రిస్ట్, స్పందన హాస్పిటల్, బెంగుళూరు. |
| విశిష్ట అతిథులు | : | డా॥ యం.యస్. రెడ్డి M.D., సైక్రియాట్రిస్ట్, అపోలో, హైదరాబాద్ |
| | : | డా॥ ఆర్. రఘురాం M.D., అడిషినల్ ప్రొఫెసర్ ఆఫ్ సైక్రియాట్రీ, NIMHANS బెంగుళూరు. |
| | | డా॥ కె. మోహన్ ఐజాక్ M.D., ఎక్స్‌హెడ్ ఆఫ్ సైక్రియాట్రీ, NIMHANS బెంగుళూరు. |
| | | డా॥ W. సీతారాం M.Ch., ప్రొఫెసర్ ఆఫ్ న్యూరో సర్జరీ, K.M.C. హాస్పిటల్, కర్నూలు. |
| ప్రత్యేక అతిథి | : | డా॥ ఇండ్ల రామసుబ్బారెడ్డి M.D., సైక్రియాట్రిస్ట్, ప్రశాంతి హాస్పిటల్, విజయవాడ |

స్థలం : నరసింహపురం

తేది : 11-3-2001

సమయం : సా॥ గం॥ 6-00 లకు

ఆత్మీయతతో

డా॥ ఉదయకుమార్ M.D., D.P.M.
న్యూరో సైక్రియాట్రిస్ట్

డా॥ శేషారత్నం M.B.,B.S., D.D.
డెర్మటాలజిస్ట్

నోట్ : సాయంత్రం 4గం॥ లకు "ఉత్తమ్ డేస్ -ఇన్" హోటల్ నుంచి బస్సు నరసింహపురంకు బయలుదేరును.

Shanti Ads. Cell : 98491 69012

# మాడరన్ కంటి వైద్యశాల

శుక్లమునకు కుట్లు వేయకుండా అధునాతన ఆపరేషన్లు (Phacoemulsification)

♦ NO INJECTION ♦ NO STITCH ♦ NO PATCH ♦ FOLDABLE I.O.L. CENTRE

16/1095, కాశిఖేలవారి అగ్రహారం, (బ్యాంక్ ఆఫ్ ఇండియా వెనుకవైపు), ట్రంకురోడ్డు, నెల్లూరు, ఫోన్ 324868

## ఫ్యాకో ఆపరేషన్లు ప్రతిరోజు నిర్వహించబడును.

### ఫ్యాకో ఎమల్సిఫికేషన్ ప్రయోజనాలు
(శుక్లమునకు కుట్లు వేయకుండా అధునాతన ఆపరేషన్లు)

* శుక్లం ముదిరేంత వరకు పేషెంట్ వేచి వుండనవసరం లేదు.
* కేవలం 5 మి.మీ. రంధ్రం ద్వారా అల్ట్రాసౌండ్ సహాయంతో శుక్లమును తొలగించి IOL అమర్చుట.
* ఫ్యాకో సర్జరీ చేసిన 2 - 3 గంటలలో ఇంటికి వెళ్లవచ్చు.
* ఫ్యాకో సర్జరీ జరిగిన 10-20 రోజులలోనే యథావిధిగా పనులు చేసుకొనే సౌకర్యము.

## రెటీనాలో వ్యాధిగలవారికి శుభవార్త!

లేజర్ మరియు రెటీనా ఆపరేషన్‌ల కొరకు మద్రాసు, మధురై వెళ్ళనవసరం లేదు.

ప్రఖ్యాత రెటీనా చికిత్సా నిపుణులు

**Dr. DEEPAK KHOSLA**

M.D. (AIIMS, New Delhi)
FMRF (Sankara Nethralaya, Chennai)
FRVS (USA)

ప్రత్యేకతలు :
* FUNDUS FLUORESCEIN ANGIOGRAPHY (కంటిలోపల నరము పొర (రెటీనా)ను ఫోటోలు తీయుట)
* DIABETIC RETINOPATHY కి లేజర్ చికిత్స
* VITRECTOMY SURGERY



డా॥ పి.యల్. రావు

డా॥ శ్రీమతి హెచ్. భారతి
M.B.B.S., D.O. (మధురై)
[illegible] F.R.M.S. (USA)

